క్లుప్తంగా

చినుకు పడితే చిత్తడే..



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి నుంచి దుగ్గొండి వరకు నెల రోజుల క్రితం మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, నిరంజన్‌రెడ్డి ప్రారంభించిన డబుల్ బీటీ రోడ్డు నిర్మాణ పనులు 10 రోజుల క్రితం నిలిచిపోయాయి. గిర్నిబావి నుంచి తొగర్రాయి మూలమలుపు వరకు 2 కిలోమీటర్ల మేర రోడ్డును పెకిలించి ఇరువైపులా మొరం పోసిన క్రమంలో వర్షం కురిస్తే మొరం జారి బురదమయంగా మారే అవకాశం ఉంది. కనీసం నడక దారి కూడా బాగాలేదు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి రోడ్డును పెకిలించిన వరకయినా పూర్తి చేస్తే వర్షాకాలం కష్టాలు తప్పుతాయని ప్రజలు కోరుతున్నారు.

కిక్కిరిసిన మీసేవ కేంద్రాలు



వర్ధన్నపేట : బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష రుణాలను ప్రభుత్వం ప్రకటించిన క్రమంలో దరఖాస్తుదారులు మీసేవ కేంద్రాల్లో మంగళవారం కిక్కిరిసిపోయారు. గడువు చివరి రోజు కావడంతో పట్టణంలోని మీ సేవ కేంద్రాల్లో జనం బారులు తీరారు. పోలీసులు క్యూలైన్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లు తప్పనిసరి కావడంతో వేలాదిగా దరఖాస్తులు రావడంతో ఒత్తిడి పెరిగి సర్వర్ మొరాయించిన విషయం తెలిసిందే. మరో పది రోజులు గడువు పెంచాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

టీటీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మరియ



వర్ధన్నపేట : తెలంగాణ టీడీపీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా మండలంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన చాడా మరియ (సురేఖ)ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ మేరకు మరియకు జ్ఞానేశ్వర్ నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మరియ మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీకి పూర్వవైభవం వస్తుందని చెప్పారు.

విద్యార్థుల ఇబ్బందులకు బాధ్యత వహించాలి

నర్సంపేట : రాష్ట్రంలో ఎండల తీవ్రత నేపథ్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతున్న ర్యాలీల్లో పాల్గొంటున్న విద్యార్థులు ఆరోగ్యపరమైన ఇబ్బందులకు గురైతే స్థానిక ఎమ్మెల్యేలు, ప్రభుత్వం బాధ్యత వహించాలని స్థానిక మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య డిమాండ్ చేశారు. పట్టణంలో ఆయన విలేకరులతో మంగళవారం మాట్లాడారు. జిల్లా విద్యా శాఖ అధికారులు ర్యాలీల కోసం ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విద్యార్థులు ప్రమాదాల బారిన పడ్డా, వడదెబ్బకు గురైనా ఎమ్మెల్యే, ప్రభుత్వం బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

ఆలయంలో 'దొంతి' దంపతుల పూజలు



గీసుకొండ : మండలంలోని ఊకల్ హవేలీ గ్రామంలోని శ్రీ నాగేంద్రసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొంతి మాధవరెడ్డి సతీమణితో కలిసి మంగళవారం పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్ష ఆలయ మర్యాదలతో వారిని శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

పరామర్శ



నర్సంపేట : కాంగ్రెస్ అనుబంధ కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షుడు ముత్తినేని వెంకన్న రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా ఆస్పత్రిలో మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, నాయకుడు ములుకల సాంబయ్య పాల్గొన్నారు.

వర్ధన్నపేట : రాగి జావ పంపిణీ చేస్తున్న అరూరి



పర్వతగిరి : ర్యాలీలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



నర్సంపేట రూరల్ : ముత్తోజిపేటలో..



గీసుగొండ : పుస్తకాలు పంపిణీ చేస్తున్న బాలిరెడ్డి



రాయపర్తిలో..





నల్లబెల్లి : జ్యోతిప్రజ్వలన చేస్తున్న పెద్ది స్వప్న

నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయం

వర్ధన్నపేట : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అరూరి రమేశ్ తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని దమ్మన్నపేట లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన విద్యాదినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా రమేశ్ హాజరై పాఠశాలలో 'మన ఊరు–మన బడి' కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు యూనిఫారాలు అందించి రాగి జావ పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ఉప్పరపల్లి స్కూల్‌లో విద్యార్థులకు నోట్ బుక్కులు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి సర్పంచ్ ఆరెల్లి స్రవంతి అంజన్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంజేపీ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన, తదితర పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు కంజర్ల రమేశ్, గుజ్జ సంపత్‌రెడ్డి, ఉపసర్పంచ్ గోక సతీశ్, ఎంజేపీ ప్రిన్సిపాల్ రాజేంద్రచారి, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, ఎంపీటీసీ సీనపెల్లి రజిత, ఎస్ఎంసీ చైర్మన్ శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్, ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌కు మహర్దశ

ఖానాపురం : నర్సంపేట ఎడ్యుకేషన్ హబ్‌గా మారుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తూరులో నిర్మించిన గదులు, ప్రొజెక్టర్లు, ఆధునీకీకరించిన భవనాలను ఆయన ప్రారంభించి విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలు, రాగిజావ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, ఎంపీడీఓ సుమనవాణి, శ్రీనివాస్‌గౌడ్, రమ, అశోక్, మంగ్యనాయక్ పాల్గొన్నారు. కాగా కొత్తూరులో భాగమైన తండాకు సీసీ రోడ్డు కోసం లావుడ్య కుమార్ అనే వ్యక్తి ఎమ్మెల్యేను ప్రశ్నించే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అతడు పోలీసులతో వాగ్వాదానికి దిగాడు.

పర్వతగిరి : మండలంలోని జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, కేజీబీవీ, మోడల్ స్కూల్‌లో విద్యాదినోత్సవం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో విద్యార్థినులు వీధి నాటకం ప్రదర్శించారు. విద్యార్థులకు రాగిజావ, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు, ఉపసర్పంచ్ జనార్దన్, ఎంపీటీసీలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, ఎస్ఎంసీ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రొజెక్టర్, గ్రంథాలయ పుస్తకాల బహూకరణ

మండలంలోని రోళ్లకల్ యూపీఎస్ యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం హెచ్ఎం సురేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ సంకినేని సరిత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారాలు అందజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ట్రై సిటీ సభ్యులు బి.సుదర్శన్, ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు సహకారంతో రూ.10వేల విలువైన ప్రొజెక్టర్, టూ ఇన్‌వన్ సౌండ్ సిస్టం, రూ.5 వేల విలువైన గ్రంథాలయ పుస్తకాలు బహూకరించగా సర్పంచ్ సరిత ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి, సంపత్, అరవింద్‌కుమార్, రాజేంద్రప్రసాద్, గిరిజ, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : మండలంలోని ముత్తోజిపేట, గురిజాల, తదితర గ్రామాల్లో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు.

రాయపర్తి : మండలంలోని రాయపర్తి, కొత్తూరు, తిర్మలాయపల్లి, తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంఈఓ రంగయ్య, సర్పంచ్‌లు కందికట్ల స్వామి, గజవెల్లి అనంతప్రసాద్, నర్సయ్య, ఐత రాంచందర్, ఉపాధ్యాయులు ఉమాదేవి, రావుల భాస్కర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలోని కేజీబీవీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యాదినోత్సవాలను ఎంపీపీ ఊడుగుల సునీతతో కలిసి జెడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీలత, తహసీల్దార్ దూలం మంజుల, సర్పంచ్ రాజారాం, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఏఈ చందర్, కేజీబీవీ ఎస్ఓ సునిత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని గిర్నిబావిలోని ఎంజేపీ విద్యాలయంలో డిజిటల్ టీవీలను ఎంపీపీ కాట్ల కోమల ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీఓ కృష్ణప్రసాద్, ఎంఈఓ శ్రీధర్, ఎంఈఓ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలో ర్యాలీలు, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ జాటోతు రమేష్‌నాయక్, జెడ్పీటీసీ లావుడ్యా సరోజ, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, సర్పంచ్ యమునారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ : మండలంలోని మొగిలిచర్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్ రాగిజావ పంపిణీ చేశారు. మూడు ఇంటరాక్టివ్ ప్యానల్ బోర్డులను, ప్రాథమిక పాఠశాలలో లైబ్రరీని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం పాక రమేశ్‌బాబు, ఎస్ఎంసీ చైర్మన్ దండు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి పురస్కారాలు

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణకు ఉత్తమ విద్యాదాతగా, మొగిలిచర్ల జెడ్పీ హైస్కూల్ కు చెందిన జలగం రఘువీర్‌కు ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పురస్కారం అందజేశారు.

సంగెం : పల్లారుగూడ, మొండ్రాయి, గొల్లపల్లి గ్రామాల్లో ఆధునికరించిన పాఠశాలలను ఎంపీపీ కళావతి, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి ప్రారంభించి విద్యార్థులకు పాఠ్యాపుస్తకాలు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కక్కెర్ల కుమారస్వామి, గూడ కుమారస్వామి, మేరుగు మల్లేశం, ఎంపీటీసీ రాణి మొగిలి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, హెచ్ఎం కె.రమేశ్, విజయ పాల్గొన్నారు.



దుగ్గొండి: డిజిటల్ టీవీని ప్రారంభిస్తున్న ఎంపీపీ



నెక్కొండ: ర్యాలీలో సర్పంచ్ యమున, ఇతరులు



గీసుగొండ : పురస్కారం తీసుకుంటున్న లక్ష్మీనారాయణ



గీసుగొండ : పురస్కారం తీసుకుంటున్న రఘువీర్



సంగెం : ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

మహిళలకు శానిటరీ న్యాప్‌కిన్స్ పంపిణీ



న్యాప్‌కిన్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ బాలిరెడ్డి

గీసుకొండ : జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తింపు పొందిన మండలంలోని మరియపురం గ్రామ మహిళల కోసం ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్లు అందుబాటులో ఉంచినట్లు సర్పంచ్ అల్లం బాలిరెడ్డి తెలిపారు. గ్రామంలోని 300 మంది మహిళల కోసం తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసి అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. హైస్కూల్ విద్యార్థినులకు కూడా ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కొనాయమాకులలో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నీరటి సుభాషిణి, గాలి కోమలత, కత్తి రమ సెర్ప్ స్త్రీశక్తి జాయింట్ లయబిలిటీ గ్రూప్‌గా ఏర్పడి తయారు చేస్తున్న ‹షీ కేర్› శానిటరీ 1200 న్యాప్‌కిన్లను బాలిరెడ్డి కొనుగోలు చేసి వారికి సహాయకారిగా నిలిచారు. ప్రతినెలా మొదటి వారంలో పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ మహిళలు న్యాప్‌కిన్లు పంచాయతీ కార్యదర్శి నుంచి తీసుకోవచ్చని ఆయన చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నల్లెల స్వప్న, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ఏఐసీసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మాధవరెడ్డి



మాధవరెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

దుగ్గొండి : తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఏఐసీసీ సభ్యుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో సోమవారం రాత్రి ఆయన 'హాథ్ సే హాథ్ జోడో' యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన కూడళ్లలో ప్రజలను ఉద్దేశించి మాధవరెడ్డి మాట్లాడారు. అధికారం లేకపోయినా తనను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుల రుణాలు పూర్తిగా మాఫీ అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు తోకల శ్రీనివాసరెడ్డి, బాబు, ఇంద్రదేవ్, కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, పెండ్యాల రాజు, దంజ్యానాయక్, సాంబయ్య, రామారావు, ఎడెల్లి శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్, పుప్పాల శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

'ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి'



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం స్థానిక మండల విద్యావనరుల కార్యాలయంలో సీఆర్పీ భరత్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందించింది. అనంతరం నరేశ్ మాట్లాడారు. నర్సంపేట పట్టణం, మండలంలోని పలు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు స్కూళ్లకు టెక్నో, ఐఐటీ, మెడికల్, గ్లోబల్ పేర్లతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా ఫీజులు దండుకుంటున్నారని, పాఠ్య పుస్తకాలు విక్రయిస్తున్నారని తెలిపారు. రైట్ టూ ఎడ్యుకేషన్ యాక్ట్ ప్రకారం కార్పొరేట్, ప్రైవేట్ స్కూళ్లలో 25 శాతం పేద విద్యార్థులకు ఫీజు రాయితీ ఇవ్వాల్సి ఉన్నా అమలు కావడం లేదన్నారు. అధికారులు తక్షణమే సదరు పాఠశాలల యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కౌశిక్, విజేందర్, ప్రమోద్, నవీన్ పాల్గొన్నారు.

పింఛన్ కోసం వృద్ధుల వెతలు



పోస్ట్‌మాన్ కోసం ఎదురుచూస్తున్న వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు

సంగెం : మండల కేంద్రంలోని సబ్‌పోస్టాఫీస్ పరిధిలో పింఛన్ కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పాట్లు పడుతున్నారు. ఎండలు మండిపోతున్న ప్రస్తుత తరుణంలో వృద్ధులు, వితంతువులు పోస్టాఫీస్ వద్ద మంగళవారం 11.30 గంటల వరకు పడిగాపులు కాస్తున్నా పట్టించుకున్న నాథుడే లేడు. సోమవారం వచ్చిన వారికి పీఓటీడీ యంత్రం పనిచేయడం లేదని మంగళవారం రావాలని చెప్పారని పెన్షన్‌దారులు వాపోతున్నారు. పోస్టాఫీస్ వద్ద నీడ కూడా లేకపోవడంతో పక్కనున్న గ్రామ పంచాయతీ వద్ద పోస్ట్‌మాస్టర్ కోసం ఎదురు చూస్తు కూర్చున్నారు. పెన్షన్ కోసం ప్రతినెలా ఇలాగే ఇబ్బందులు పడుతున్నామని పెన్షనర్లు తెలిపారు. ఇకనైనా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరుతున్నారు. కాగా స్థానిక సబ్ పోస్టాఫిస్ పరిధిలో 12 బ్రాంచి పోస్టాఫీసులుండగా కేవలం 6 మాత్రమే పీఓటీడీ యంత్రాలు కేటాయించినా అందులో 3 మాత్రమే పని చేస్తుండడం గమనార్హం. పోస్ట్‌మాన్ రాకేశ్‌ను బదిలీ చేయడంతో ఐడీ మార్చేందుకు వెళ్లడంతో ఆలస్యం అయ్యిందని సబ్ పోస్ట్‌మాస్టర్ రమేశ్ తెలిపారు.

కేసీఆర్, ఎర్రబెల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం



రాయపర్తి : కాంట్రాక్ట్ లెక్చరర్‌లను రెగ్యులరైజ్ చేయడాన్ని హర్షిస్తూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటానికి లెక్చరర్లు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం కళాశాల టాపర్లుగా నిలిచిన అర్చన, ఎం.సత్య, కల్పన, అఖిల్, జావేద్, రజితలను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, అధ్యాపకులు విజయకుమారి, నవీన్‌కుమార్, పి.రాజు, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



సంగెం : మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన సూత్రపు సతీష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా బాధిత కుటుంబానికి మంజూరైన పార్టీ సభ్యత్వ బీమా రూ.2 లక్షల చెక్కును హనుమకొండలోని తన నివాసంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం అందజేశారు. ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బకాయి డీఆర్ విడుదల చేయాలి

నెక్కొండ : ప్రభుత్వం బకాయి ఉన్న రెండు విడుతల కరువు భృతి (డీఆర్) విడుదల చేయాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్షుడు గటిక మల్లయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆ సంఘ భవనంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గతేడాది జనవరి నాటి కరువు భృతి విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంకా రెండు డీఆర్‌లు బకాయి ఉంచడం పట్ల విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వడ్డె లక్ష్మీనారాయణ, కుడికాల సోమశేఖరం, దొడ్డ శ్రీహరి, సుభద్ర, కమలమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో తహసీల్దార్ పరిశీలన



స్థానికులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కోమి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సింగ్‌లాల్

పర్వతగిరి : మండలంలోని తూర్పుతండాలోని ప్రభుత్వ భూమిని సదరు భూమి ఆక్రమణకు గురౌతోందన్న ఆరోపణల నేపథ్యంలో తహసీల్దార్ కోమి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొంత కాలంగా తమ స్వాధీనంలో ఉన్నాయని స్థానికులు తెలుపగా ప్రభుత్వ రికార్డుల్లో బీడు భూములుగా నమోదై ఉన్నాయని తహసీల్దార్ చెప్పారు. సదరు భూముల్లోకి ఎవరూ వెళ్లొద్దని తెలిపారు. రెండ్రోజుల్లో భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుంటామన్నారు.

కబ్జా నిరూపిస్తే రాజీనామా చేస్తా

మండలంలోని తూర్పుతండాలో ప్రభుత్వ భూమిని తాను కబ్జా చేసినట్లు ఎవరైనా నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేసి రాజకీయ సన్యాసం తీసుకుంటానని జెడ్పీటీసీ బానోతు సింగ్‌లాల్ తెలిపారు. ఆ తండాలో ఆయన మాట్లాడారు. తన సోదరుడు హైదరాబాద్‌లోని ఫ్లాట్‌ను అమ్మి తండాలో వ్యవసాయ భూమి కొన్నప్పటికి డబ్బులు తీసుకున్న వారు మళ్లీ తిరగబడుతున్న విషయంలో తనను లాగుతున్నారని చెప్పారు. ఆరోపణలు చేసిన వ్యక్తులే భూకబ్జాకు పాల్పడుతున్నట్లు తన దగ్గర ఆధారాలు ఉన్నాయని తెలిపారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట



కార్యక్రమంలో మహిళలతో ఎంపీపీ, జెడ్పీటీసీ

రాయపర్తి : మహిళల ఆర్థికాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ తెలిపారు. మండలంలోని కొత్తూరులో కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళవారం వారు కుట్టుమిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చొరవతో కుట్టుమిషన్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు వినియోగించుకుని ఉపాధి పొందడంతోపాటు ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా బలపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ట్రస్ట్ పరిశీలకురాలు పంజా కల్పన, ఎంఈఓ రంగయ్య, సర్పంచ్ కందికట్ల స్వామి, ఎంపీటీసీ కందికట్ల రాధమ్మ రాజయ్య, మందాటి సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

చెన్నారావుపేట : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ తడుగుల విజయ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23న నర్సంపేటలో నిర్వహించనున్న మహాసభకు సంబంధించిన కరపత్రాలను పట్టణంలో మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ మేనిఫెస్టోలో పొందుపర్చిందని గుర్తు చేశారు. మోసపూరిత హామీలతో ఓట్లు దండుకుని కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు దాటుతున్న పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించడాన్ని నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. మహాసభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగ కులస్తులందరూ రావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాబు, మేకల సదానందం, జన్ను రవి, దిలీప్, సదానందం, బర్ల దేవదాసు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలి కోసం నిరీక్షణ



రాంధన్ తండా వద్ద పని చేస్తున్న కూలీలు

వర్ధన్నపేట : ఉపాధి హామీ పథకం కింద చేసిన పనికి సంబంధించి కూలి డబ్బుల కోసం కార్మికులు మూడు వారాలుగా నిరీక్షిస్తున్నారు. మండలంలోని రాంధన్‌తండా, చక్కు తండాల్లో ఎస్సారెస్పీ కాల్వ తవ్వకం పనులు ఉపాధి కూలీలు చేస్తున్నారు. మే మూడో వారం వరకే కూలీల డబ్బులు జమ కాగా గత మూడు వారాల డబ్బులు ఇంకా జమ కాలేదు. సకాలంలో కూలి అందక ఇబ్బంది పడుతున్నామంటూ కూలీలు వాపోతున్నారు. ఇప్పటికైనా కూలి డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.